

క్రైస్తవ మాసపత్రిక
క్రై పా వా క్యము
www.preachers training school.in
ఫిబ్రవరి
2026
SONY

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

ఈ సంచికలో . . .


1. దేవునిచే నిర్మితమైన వివాహ బంధము - కె.జి. కుమార్

2. ఆదిమ సంఘము ఎట్లు అభివృద్ధి చెందెను? - పి. చంద్రశేఖర్

3. ప్రతి దినము క్రైస్తవుడు చేయవలసినవి - డి. శ్రీధరరావు

4. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 148 - కె. సంధ్యారాణి

5. మనము యేసునందు రక్షణ ఏలాగు పొందగలము? - కె.జి. కుమార్



## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీచందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711



కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా

ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

# క్రైస్తవార్త్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 29 ఫిబ్రవరి 2026 సంచిక 2

## దేవునిచే నిర్మితమైన వివాహ బంధము

- డా॥ కె.జి.కుమార్

దేవునిచే ఏర్పాటు చేయబడిన వివాహ బంధము లేక దేవుని జ్ఞానానుసారమైన వివాహమును గూర్చి కొంత నేర్చుకొనుట ఎంతైన అవసరము. ఈ లోకములో కాలానుగుణమైన వివాహమునకు ఎన్నో ఆలోచనలు తలంపులమధ్య జరుగును. ఇది మంచి వివాహము కావచ్చు. కాలపరిస్థితుల ప్రభావమునకు లోనైనప్పుడు చెడ్డది కావచ్చు. నీవు మానక చేయు ఏ పనియైనను నీకు నిపుణత్వము ఇచ్చును. Practice makes perfect అనగా నీవు నీ భార్య మీ వివాహములో మంచి ఫలములు ఇవ్వాలని అనుకొన్నచో దేవుని ప్రేమించి దేవుని మార్గములలో నడువుడి.

మీ వివాహ జీవితములో ఎక్కడో, ఏదో విషయమై ఒకరునొకరు అంగీకరించకపోవు సమయములుండుట అరుదు. నీవు ఒక కారును నడిపినప్పుడు దానిని సరియైన మార్గము గుండా పోయినప్పుడు గమ్యమును చేరగలవు. మనము నడుపు కారును అక్కడక్కడ మార్గమును సరిచేయవలసియుండును అది నెమ్మదిగా, సున్నితముగా చేయుదుము.

వివాహ జీవన విధానములో మనము ఎఫె. 5:33ను జ్ఞాపకము చేసుకొనవలసి

యున్నది. "మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను.'' యిరువురు ఒకరినొకరు గౌరవించుకొనుచు ప్రేమ గలిగియుండవలెను. ఒకరి ప్రేమకు ఒకరు ఆకర్షితులై యుండవలెను. నీ భార్య నిన్ను ప్రేమించుచున్నదని నీవు గ్రహించినప్పుడు ఆమెను నీవు గౌరవించగలవు. అప్పుడు యిరువురు ప్రేమపూర్వకముగా ఒకరిపై ఒకరు ఒదిగియుందురు. ఇది ఒక అద్భుతము.

ప్రతియొక్క వివాహములో సమస్యలు, పోరాటములు ఎందుకు సంభవించుననగా వారిరువురు అయోగ్యమైన వివాహబంధమును ఒప్పుకొన్నారు గాన. ప్రభువైన యేసు మనకు బోధించినది ఏమనగా భార్య భర్తలు ఒకరికినొకరు విధేయులై వుండవలెనని వారు దేవునికి విధేయులైనచో దేవునిచే జతపర్చబడినవారు అవిధేయత కలిగియుండరు కదా! ఒకరినొకరు భక్షించుకొన్నయెడల వారి వివాహబంధం శపించబడుతుంది. విచ్ఛిన్నత, అవహేళనము మిగులును. మీ యిరువురుమధ్య దేవుని వాక్యమును పెట్టికొనిన యెడల దేవుడు మీ జీవన విధానమునకు దేవుడు మార్గదర్శకుడై శాంతి సమాధానములు మీ గృహములో నుంచును కదా!

దేవునిపై ఆధారపడినప్పుడు నిస్పృహతో కూడిన వివాహబంధమును సర్వసమృద్ధి గలదానిగా చేయును. ఆది. **2:24** "కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు'' దేవుడే కదా వివాహమును స్థాపించి, ఆ వివాహమునకు హవ్వ, ఆదామే కాక దేవుడు సాక్షిగా వుండెను. నేడు చాలామంది క్రైస్తవ వివాహము దేవుని సాక్షిగా పెట్టి చేసుకొని, వారు విడిపోయినప్పుడు విగ్రహారాధికుడైన న్యాయాధిపతిచేత విడదీయపడుచున్నారు ఇది ఎంత ఘాతకము. మలాకి **2:14** "అది ఎందుకని మీరడుగగా, యౌవన కాలమందు నీవు పెండ్లిచేసికొని అన్యాయముగా విసర్జించిన నీ భార్య పక్షమున యెహోవా సాక్షియాయెను, అది నీకు తోటిదై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు గదా, నీ పెండ్లి భార్య గదా?''

వివాహము చేసుకొన్నప్పుడు వారి ఆలోచనలలో ఇకమీదట నా భార్య నా ఒంటరితనము భర్తీ చేసి నన్ను తన హృదయమంతటితో ప్రేమించి నా ప్రతీ

అవసరతలో పాలిభాగస్తురాలుగా నుండునని తలంచును. వివాహము అన్నది ఇరువురి ఆశయములలో అట్లు భావించి దేవుని మరతురు. నీ భార్యను గాని, నీ భర్తను గాని నీవు నిండు హృదయముతో ప్రేమించవలెనన్నా మీరిరువురు దేవునికి లోబడి దేవుని ప్రేమించినచో మీకు నమ్మకమైన జీవితమును దేవుడనుగ్రహించును. భార్యభర్తలు యిరువురు ఒకరి అవసరతలు ఒకరు పూర్తిగా తీర్చగలిగినప్పుడు మీరు దేవుని మరచిపోవుదురు. ఒకవేళ భార్య భర్త యిరువురు సమస్యలలో చిక్కుకొన్నప్పుడు దేవుడు మీ సమస్యలను తీర్చగలడని తెలుసుకొనుడి. ఒక విషయము యిరువురు జ్ఞాపకముంచుకొనుట అవసరము. భార్య భర్తలిరువురు ఒకరి అవసరతలను ఒకరు తీర్చలేనప్పుడు దేవుడు తీర్చగలడు. అసలు విషయము ఏమనగా మీరిపుడు సంభాషించుకొనకపోతే ఒకరి అవసరతలు ఒకరుకు తెలియవు తీర్చుకొనలేరు.

ఎఫె. 5:33 "మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తననువలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగియుండునట్లు చూచుకొనవలెను" ఈ కార్యములో దాగియున్న భావము ఏమనగా స్త్రీ పురుషులకు వేరు వేరు కోర్కెలుండును వాటిని వారు ప్రేమతో గౌరవించుట నేర్చుకొనవలెను. దేవుడిని, ఆయన వాక్యమును నీ హృదయములో నింపుకో అప్పుడు "దేనినిగూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయములోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసుక్రీస్తువలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును" (ఫిలి. 4:6-7).

ప్రేమ పనిచేయుట ఎట్లనగా "కాబట్టి మీరు సమాధానమను బంధముచేత ఆత్మ కలిగించు ఐక్యమును కాపాడుకొనుటయందు శ్రద్ధ కలిగినవారై, ప్రేమతో ఒకనినొకడు సహించుచు, మీరు పిలువబడిన పిలుపునకు తగినట్లుగా దీర్ఘశాంతముతో కూడిన సంపూర్ణ వినయముతోను సాత్వికముతోను నడుచుకొనవలెనని, ప్రభువునుబట్టి ఖైదీనైన నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను." (ఎఫె. 4:1-3). వివాహము అనునది ఒక నిబంధనతో కూడిన ఒడంబడిక కాబట్టి నీ భార్యను గాని, నీ భర్తను గాని, నీవు నీ జీవితాంతం ఎలాగు ప్రేమించగలవో అది నీ వివాహపు దినమున నిర్ణయించలేవు గదా! యేసు

యిలాగున చెప్పియున్నాడు ప్రేమ అనునది ఒక భావన (Feeling) కాదు గాని ప్రేమ అనునది ఒక ఎంపిక (choice) ప్రభువారు చెప్పినది ఏమనగా యోహా. 15:12-13 "నేను మిమ్మును ప్రేమించినప్రకారము, మీరొకనినొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ. తన స్నేహితులకొరకు తన ప్రాణము పెట్టువానికంటె ఎక్కువైన ప్రేమగలవాడెవడును లేడు" ప్రభువారు సిలువను అధిరోహించుచున్నప్పుడు ఆయన ఆ సిలువ మరణమును భావించలేదుగాని ఆ సిలువను మరణమును అనుభవించినాడు. మనము మన పాపముల నిమిత్తము సిలువను అధిరోహించలేము గాని యేసు మనలను ప్రేమించెను గాన ఆయన ఆ మార్గమును ఎంచుకొనెను.

నీవు నీ భాగస్వామిని ప్రేమించుట కష్టమనుకొన్నయెడల, నీవు అవివాహితుడుగా వుండుట మేలను తలంచెదవు. అయితే నీవు అవివాహితుడుగా వున్నప్పుడు వివాహము చేసుకొన్న యెడల ఎంత బాగుండునని తలంచెదవు. వాస్తవానికి సత్యమేమిటంటే నీ వివాహ జీవితము ఎన్నో సవాళ్ళలను ఎదుర్కొనవలసివచ్చును కాని నీవు ఒక క్రైస్తవుడుగా దేవుడు తన సువార్తతో ఏ విధముగా ప్రేమించి పిలచినాడో ఆయన ప్రేమను గుర్తించుము. నీకు కలుగు ప్రతీ కష్టమునుండి క్రీస్తును ప్రేమించినచో క్రీస్తునందు నీ వైవాహిక జీవితము ఎంతో నీవు క్రీస్తువలె ఎదుగుచూ అన్ని విషయములలో నమ్మకమైనవాడవుగా నుందువు.

హెబ్రీ 18:20-21 "గొఱ్ఱెల గొప్ప కాపరియైన యేసు అను మన ప్రభువును నిత్యమైన నిబంధన సంబంధమగు రక్తమునుబట్టి మృతులలోనుండి లేపిన సమాధానకర్తయగు దేవుడు, యేసుక్రీస్తుద్వారా తన దృష్టికి అనుకూలమైనదానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్తప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగును గాక ఆమెన్" నీవు గ్రహించనిదానియందు నీవు విశ్వాసముంచలేవు. ఎందుకనగా విశ్వాసమనునది జ్ఞానముపై ఆధారపడి వుండును. యేసుయొక్క పునరుత్థాన శక్తిని నీవు గుర్తించలేవు, క్రీస్తు అర్పణ మరియు రక్తము నీకును దేవునికి మధ్య సమాధానము తెచ్చినది. నీ పాపములను కడుగుటయే గాక నీకు పరలోక ప్రాప్తిని కలుగజేయుచున్నది.

వివాహమనునది జన్మకు ఒక్కసారే గనుక దానిని పవిత్రముగా, పరిశుద్ధముగా దేవుని వాక్యానుసారము జరుగుటనునది ముఖ్యము. వివాహములో జతచేయబడుచున్న వారు ముఖ్యముగా క్రైస్తవులు దేవునిచేత జతచేయబడుదురు. మలాకీ 2:14 "అది ఎందుకని మీరడుగగా, యౌవన కాలమందు నీవు పెండ్లిచేసికొని అన్యాయముగా విసర్జించిన నీ భార్య పక్షమున యెహోవా సాక్షియాయెను, అది నీకు తోటిదై నీవు చేసిన నిబంధనకు పాత్రురాలు గదా, నీ పెండ్లి భార్య గదా.", మత్త. 19:4-6 "ఆయన- సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు ఇందు నిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువలేదా? కాబట్టి వారికను ఇద్దరుకాక ఏకశరీరముగా ఉన్నారు గనుక దేవుడు జతపరచినవారిని మనుష్యుడు వేరుపరచకూడదని చెప్పెను."ఈవచన ములు తిరిగి ఏదేనులో జరిగిన ఆది వివాహము బలపర్చుచున్నది, అయితే క్రీస్తునందు వివాహము యిరువురు ఒకే ఒక ఆత్మతో నింపబడి, ఏకస్తులుగా నుండుటకు అనగా ఏకశరీరముగా నుండుటకు, అప్పుడు వారు పరిశుద్ధ స్థితిలో పిల్లలను కనుట లేనియెడల వారి పిల్లలు అపవిత్రులగునని పౌలు 1 కొరి.7:14 "అవిశ్వాసియైన భర్త భార్యనుబట్టి పరిశుద్ధపరచబడును; అవిశ్వాసురాలైన భార్య విశ్వాసియైన భర్తనుబట్టి పరిశుద్ధపరచబడును. లేనియెడల మీ పిల్లలు అపవిత్రులై యుందురు, ఇప్పుడైతే వారు పవిత్రులు." ఎందుకనగా వివాహము అన్ని విషయములో ఘనమైనది, అయితే వివాహము దేవునియందు మహిమపర్చబడవలెనన్నా దానికి గల విలువలన్నిటితో జరుగవలెను. పరిశుద్ధ వివాహమునకు రంగు, రుచి, వాసన వుండవు అనగా కులము, గోత్రము, వంశావళి వుండవు. కాబట్టి దైవికమైన వివాహము, కుటుంబము కలిగియుండాలంటే దేవుని గూర్చిన జ్ఞానము అవసరము.

# ఆదిమ సంఘము ఎట్లు అభివృద్ధి చెందెను?

పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240

ప్రభువునందు ప్రియమైన కృపావాక్యము పాఠకులందరికి మా హృదయపూర్వక వందనములు తెలియజేయుచున్నాను. దేవుని మహాకృపనుబట్టి గత సెమిస్టర్ చాలా చక్కగా డా॥ కె.జి.కుమార్‌సార్‌గారి సారథ్యములో దేవునికి మహిమకరముగా జరిగినది. కొంతమంది విద్యార్థిని విద్యార్థినులు తమ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసికొనిరి. ఇంత గొప్ప కార్యములను పి.టి.స్కూల్ ద్వారా జరిగించుచున్న దేవునికి మహిమ కలుగును గాక. ఆగష్టు 3, 2026 నుండి క్రొత్త నూతన విద్యార్థి, విద్యార్థినులను బైబిలు తర్ఫీదు పొందుటకు అడ్మిషన్సు జరుగుచున్నవి కావున ఆసక్తి కలిగిన యువతి, యువకులు ఆలస్యము చేయక ఇప్పుడే మీ సీట్లను రిజర్వ్ చేసుకొండి. వెంటనే డా॥కె.జి.కుమార్‌సార్‌ను 9849031095 సంప్రదించండి.

క్రీస్తు సంఘము ఒక క్రొత్త సంఘము కాదు. మొదటి శతాబ్దములోనే భారతదేశమునందు అపొస్తలుడైన తోమాచే సువార్త బోధించబడినది. క్రీస్తు సంఘము అమెరికా సంఘము అని కొందరు భావించెదరు. అది అమెరికాలో ఆరంభించబడలేదు గాని యెరూషలేములో యించుమించు రెండువేల ఇరవై ఆరు సంవత్సరముల క్రితము అనగా క్రీ.శ.33 క్రీస్తుప్రభువుచే స్థాపించబడినది. సంఘము అను పదము "ఎక్లేషియా" అను గ్రీకు పదము నుండి వచ్చినది. దీని అర్థము "పిలువబడినవారు" ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్యనివాసులుగా చేసెను (కొల. 1:13, మత్త. 16:18).

**I.** <u>**సంఘముయొక్క పని:**</u>**–** ఆ దినములలో శిష్యుల సంఖ్య విస్తరించునప్పుడు (అపొ.కా. 6:2-3) సంఘముయొక్క పని ప్రత్యక్షంగాను, పరోక్షముగాను అపొస్తలుల కార్యములలో తెలియజేయబడియున్నది. ప్రతి విశ్వాసి సంఘమందు పనిచేయాలి, మనము పని చేయుటకు ప్రభువే గొప్ప మాదిరి. "దేవుడు ఆయనకు తోడై యుండెను గనుక ఆయన మేలు చేయుచు అపవాదిచేత పీడింపబడినవారినందరిని

స్పష్టపరచుచు సంచరించుచుండెను'' (అపొ.కా. 10:38, 1 పేతు. 2:21). అయితే సంఘముయొక్క పనిని చేయుటకు దేవుడు కొంతమందిని ప్రత్యేకించెను (సౌలు, బర్నబా). "వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ-నేను బర్నబాను సౌలును పిలిచిన పనికొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను'' (అపొ.కా. 13:2).

ఎ. క్రీస్తు సంఘసభ్యులుగా మనకున్న సమస్తాన్ని సజీవయాగముగా దేవునికి సమర్పిస్తూ, సేవ చేస్తూ దేవుని ఆరాధన చేయాలి (రోమా 12:1-2). అనగా ఏకాగ్రత కలిగి మనస్సును ఒకే విషయంపై నిలిపి, హృదయమును మనస్సాక్షి ద్వారా దేవుని వైపునకు నడిపించుటయే.

బి. సంఘముయొక్క పనిని ముడు విధములుగా చేయవచ్చును

1) సువార్తను ప్రకటించుట

2) సంఘక్షేమాభివృద్ధిని కలుగజేయుట

3) దాతృత్వము

## 1. సువార్తను ప్రకటించుట

ఎ) అయితే యేసు వారియొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను'' (మత్త. 28:18-20, మార్కు 16:15-16). క్రైస్తవులందరూ ప్రపంచానికి సువార్త ప్రకటించాలని ప్రభువు చెప్పిన ఆజ్ఞ మనకు ఒక సవాలు తెలియజేస్తుంది. అయితే అందరును ప్రకటింపసాధ్యమేనా? సాధ్యము కాదు కావున సువార్త ప్రకటించేవారికి సహాయము చేయాలి. ఆలాగు చేయుటద్వారా ప్రభువు చెప్పిన ఆజ్ఞను నెరవేర్చగలము. ఫిలిప్పీ సంఘమువారు అపొస్తలుడైన పౌలునకు ఆర్థిక సహాయము చేసిరి. "మొదటి దినము నుండి ఇదివరకు సువార్త విషయములో మీరు నాతో

పాలివారై యుండుట చూచి, మీలో ఈ సత్క్రియ నారంభించినవాడు యేసుక్రీస్తు దినమువరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను'' (ఫిలి. 1:3-5, 4:15-17). ఫిలిప్పీయులారా, సువార్తను నేను బోధింపనారంభించి మాసిదోనియాలో నుండి వచ్చినప్పుడు ఇచ్చు విషయములోను పుచ్చుకొను విషయములోను మీరు తప్ప మరి ఏ సంఘపువారును నాతో పాలివారు కాలేదని మీకే తెలియును. ఏలయనగా థెస్సలోనీకలో కూడ మీరు మాటిమాటికి నా అవసరము తీర్చుటకు సహాయము చేసితిరి. నేను యీవిని (ధనమును) అపేక్షించి యీలాగు చెప్పుటలేదు గాని మీ లెక్కకు విస్తారఫలము రావలెనని అపేక్షించి చెప్పుచున్నాను.''

బి. <u>అపొస్తలుల కార్యముల గ్రంథముల సువార్త ప్రకటనను గూర్చి చూడగలము</u>

1. అపొ.కా. 5:28 వచనములో ప్రధాన యాజకుడు వారిని చూచి-మీరు ఈ నామమునుబట్టి బోధింపకూడదని మేము మీకు ఖండితముగా ఆజ్ఞాపింపలేదా? ఇదిగో మీరు యెరూషలేమును మీ బోధతో నింపియున్నారు. ఆదిమ క్రైస్తవులందరు క్రీస్తు బోధతో పట్టణమును నింపియుండిరి.

2. ఆ కాలమందు యెరూషలేములోని సంఘమునకు గొప్ప హింస కలిగినందున అపొస్తలులు తప్ప అందరు యూదయ సమరయ దేశములయందు చెదరిపోయిరి. కాబట్టి చెదరిపోయినవారు సువార్త వాక్యమును అనగా క్రీస్తును ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:1,4; 5:42).

3. పౌలు బర్నబాలు కలిసి వివిధ ప్రాంతాలకు సువార్త ప్రకటించిరి. అంతియొకయ నుండి సెలూకయ, సెలూకయ నుండి కుప్ర, కుప్ర నుండి పాపు, పాపు నుండి పంఫూలియా, పెర్గె. పెర్గె నుండి పిసిదియా ఈ విధముగా మొదటి శతాబ్దపు క్రైస్తవులు సువార్తను ప్రకటించి, యేసుక్రీస్తునకు మంచి సాక్షులుగా ఉన్నారు (అపొ.కా. 1:8, 3:15, 5:32, అపొ.కా. 10:39). అయితే ఈనాటి క్రైస్తవులు సువార్తను ప్రకటిస్తున్నారా? పౌలువలె సువార్త ప్రకటించు భారము కల్గియుండవలెను (1 కొరి. 9:16).

**2. <u>క్షేమాభివృద్ధి కలుగజేయుట:-</u>** క్షేమాభివృద్ధి అనగా కట్టుట, క్షేమము కలుగజేయుట దృఢముగా నిర్మించుట అని అర్థము. "మనమందరము విశ్వాస విషయములోను

దేవుని కుమారుని గూర్చిన జ్ఞాన విషయములోను ఏకత్వము పొంది సంపూర్ణ పురుషులమగువరకు, అనగా క్రీస్తునకు కలిగిన సంపూర్ణతకు సమానమైన సంపూర్ణత కలవారమగువరకు, ఆయన ఈలాగు నియమించెను. పరిశుద్ధులు (క్రైస్తవులు) సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము (సంఘము) క్షేమాభివృద్ధి చెందుటకును (ఎఫె. 4:11-13,16) సంఘము ఎల్లప్పుడూ క్షేమాభివృద్ధి నొందుచుండవలెను. ఇది చాలా ప్రాముఖ్యము ఇది ఎన్నటికి ఆగిపోనటువంటి సంఘముయొక్క బాధ్యత. పౌలు, బర్నబాలు దెర్బేకు బయలుదేరిపోయి వారు ఆ పట్టణములో సువార్త ప్రకటించి అనేకులను శిష్యులనుగా చేసిన తరువాత లుస్త్రకును, ఈకొనియకును, అంతియొకయకును తిరిగివచ్చి శిష్యులను మనస్సులను దృఢపరచి-విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెనని వారిని క్షేమాభివృద్ధి కొరకు హెచ్చరించిరి. విశ్వాసులను బలపర్చినట్లు చూడగలము. సంఘము క్షేమాభివృద్ధి నొందునట్లు సువార్త కూడికలు, బైబిలు ఉపన్యాస కూడికలు, లెక్చర్‌షిప్స్‌వంటివి సంఘము నిర్వరించుకొనుట మంచిది. కేవలం ఆదివారపు ఆరాధన, బైబిల్ క్లాసులు సరిపోవు. సంఘమనే శరీరము క్షేమాభివృద్ధి నొందునట్లు సంఘము ద్వారా పైన పేర్కొనినవన్నియు జరుగుట మంచిది.

**3. <u>దాతృత్వము</u>:-** దాతృత్వము అనగా ఇతరులకు సహాయము చేయుట, ఉపకారము, కనికరము చూపుట, మేలు చేయుట అని అర్థము. ఈ దాతృత్వమును గూర్చి క్రొత్త నిబంధనలో చాలా వాక్యాలను చూడగలము. "కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరినవారి యెడలను మేలు చేయుదము" (గల. 6:10). కనికరము గలవారు ధన్యులు; వారు కనికరము పొందుదురు (మత్త. 5:7). ఈ లోకపు జీవనోపాధి గలవాడై యుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతని యెడల ఎంత మాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును (1 యోహా. 3:17). తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమైన భక్తి యేదనగా-దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు ఇహలోక మాలిన్యము తనకంటకుండ తన్నుతాను

కాపాడుకొనుటయును (యాకో. 1:27) ఉపకారమును ధర్మమును చేయమరచిపోకుడి, అట్టి యాగములు దేవునికిష్టమైనవి (హెబ్రీ 13:16, అపొ.కా. 2:44-45, 9:36,39). "పుచ్చుకొనుటకంటె ఇచ్చుట ధన్యము అని ప్రభువైన యేసు చెప్పిన మాటలు జ్ఞాపకము చేసుకొనుడి (అపొ.కా. 20:35, మత్త. 10:8). ఈలాగున మొదటి శతాబ్ధపు క్రైస్తవులు ఏకహృదయమును ఏకాత్మయు గలవారై ఎవడును తనకు కలిగినవాటిలో ఏదియు తనదని అనుకొనలేదు. వారికి కలిగినదంతయు వారికి సమిష్టిగా ఉండెను (అపొ.కా. 4:32, 34-35). కనుక ప్రియపాఠకులారా సంఘములోని ప్రతివారు 1) సువార్త ప్రకటించాలి 2) క్షేమాభివృద్ధి కొరకు తమవంతు పనిచేయాలి 3) దాతృత్వము కలిగి విస్తరించి, మంచి ఆత్మీయ ఫలములు ఫలించాలని కోరుకొనుచున్నాము. మీ అందరికి మా వందనములు.

## "ప్రతి దినము క్రైస్తవుడు చేయవలసినవి"

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** అపొ.కా. 2:46

**పరిచయము:**

ప్రభువునందు ప్రియమైన "కృపావాక్యము" పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున వందనములు. దేవుని మహాకృపనుబట్టి అందరు బాగున్నారని తలంచుచున్నాము. ఈ నెల మాసపత్రిక ద్వారా మనము తెలుసుకోవలసిన విషయములు బైబిలునందు కొన్ని సంగతులు గ్రహించుదుము. ప్రతి దినము క్రైస్తవుడు చేయవలసినవి ధ్యానింతుము.

### 1. ప్రతి దినము దేవునికి మొఱ్ఱపెట్టాలి ప్రార్థన చేయాలి. కీ. 88:9

క్రైస్తవుని దేవుని విడువక, యెడతెగక ప్రతి దినము ప్రార్థన చేయాలి అది క్రైస్తవుని బాధ్యత. లూకా 18:1, 1 థెస్స. 5:16

### 2. ప్రతి దినమును లేఖనములను పరిశోధించాలి. అపొ.కా. 17:11

వాక్యము బోధించబడుచున్నప్పుడు లేదా చదువుచున్నప్పుడు తప్పకుండా వాటిని పరిశోధించాలి. ప్రతి క్రైస్తవుడు ప్రతి దినము లేఖనములను పరిశోధించాలి. పరిశోధించుట ద్వారా అనేక సంగతులను తెలుసుకోగలము.

### 3. ప్రతి దినము ఒకనినొకడు బుద్ధి చెప్పుకోవాలి. హెబ్రీ 3:14

నేడు అనబడు సమయముండగానే ప్రతి దినము ఒకనినొకడు బుద్ధి చెప్పుకొనుడి. మనము విశ్వాసములో బలపడు నిమిత్తము దేవుని గూర్చి ఆత్మీయ సంగతులు తెలుసుకొను నిమిత్తము బుద్ధి చెప్పుకొనుట మంచిది.

### 4. ప్రతి దినము వాక్యమును బోధించాలి. లూకా 21:37

యేసుక్రీస్తు ఈ లోకంలో ఉన్నప్పుడు పగటియందు దేవాలయములో బోధించుచు ఉండేవాడు (లూకా 19:47). పౌలు తిమోతికి సమయమునందు అసమయమునందు వాక్యమును బోధించుము. సువార్తికునిగా పనిచేయుము అని పౌలు తెల్పును. 2 తిమో. 4:2, మార్కు 16:15-16.

### 5. పౌలు ప్రతి దినము తర్కించుచుండెను. అపో.కా. 17:17

సమాజ మందిరములలోను యూదులతోను, భక్తిపరులైనవారితోను ప్రతి దినమున సంతవీధిలో తన్ను కలుసుకొనువారితో తర్కించుచు వచ్చెను అలాగున ప్రతి బోధకుడు, విశ్వాసులు వాక్యము విషయమై తర్కించుకొనుట మంచిది. అపో.కా. 19:9

### 6. ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచు. అపో.కా. 2:46

మనము గమనించినప్పుడు ఆదిమ సంఘము ప్రతి దినము దేవాలయములో తప్పక కూడుకొనుచున్నారు. నేటి కాలములో క్రైస్తవులు నియమింపబడిన దినములలో కూడా సంఘకార్యక్రమములకు రావడము లేదు. బైబిలు తరగతులు, స్త్రీ కూడికలు, ఆదివారం బైబిల్ క్లాసు, ఆరాధనకు రావడము లేదు. ఇది విచారకరమైన సంగతి. ఆదిమ సంఘము ఎల్లప్పుడు తప్పక ప్రతి దినము కూడుకొనుచుండిరి. దేవుని స్తుతించుచు ప్రజలందరివలన దయపొందినవారైరి.

**7. ప్రతి దినము మనకు దేవుని విషయముల విషయమై సిద్ధపడి యుండాలి. హెబ్రీ 10:24**

సమాజము కూడుట మానక ఉండునట్లు ప్రతి దినము ఒకనినొకడు హెచ్చరించు ఆ దినము సమీంచుకొలది పురికొల్పవలెను. ఆరాధనకు సమయమునకు వచ్చుట, కానుకలు ఇచ్చుట. సువార్త ప్రకటన విషయమై సిద్ధపాటు ప్రతివారు కలిగియుండాలి. మత్త. 28:19-20.

**8. ప్రతి దినము ఆయన సిలువను ఎత్తుకొనవలెను. లూకా 9:23**

సిలువను ఎత్తుకొనుట అనగా సిలువపై మరణించి క్రీస్తును ప్రకటించుట. 1 కొరి. 15:1-3. క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానము ప్రకటించుటయే సిలువను ఎత్తుకొనుట ఈ విధముగా ప్రతి క్రైస్తవుడు ప్రతి దినము చేయవలసినవాటిని గ్రహించి, మనము చేయుచు మన విశ్వాసులను మేలుకొలపనాలోచింతుము. అట్టి కృపాభాగ్యము దేవుడు మనకు అనుగ్రహించును గాక. అందరికి వందనములు.

## ఓ జీవన నేస్తమా జాగ్రత్త!–148

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

నీ యౌవనమునుబట్టి ఎవడును నిన్ను తృణీకరింపనియ్యకుము గాని, మాటలోను, ప్రవర్తనలోను, ప్రేమలోను, విశ్వాసములోను, పవిత్రతలోను, విశ్వాసులకు మాదిరిగా ఉండుము (1 తిమోతి 4:11,12).

ఈ వాక్యభాగం మనం చదివినప్పుడు ఇది కేవలం సువార్తికునికే వర్తిస్తుంది కాని మనకు కాదు అని అనుకుంటాం. క్రైస్తవ జీవితాన్ని జీవిస్తున్న ప్రతి ఒక్కరికి కూడా ఇది వర్తించును. సువార్తికుడు విశ్వాసులకు మాదిరికరముగా వుండాలి. అలాగుననే విశ్వాసులు కూడా తోటి విశ్వాసులకు సంఘానికి మాదిరికరముగా జీవించాలి.

చాలామందికి పేరులోనే క్రైస్తవులుగా కనిపిస్తారు కాని వారు బ్రతుకులో క్రీస్తు

వుండడు. ఇది చాలా విచారకరము. సంఘములో వున్నవారందరితో కూడా మనం చాలా మృదువుగా అనగా ఉప్పు వేసినట్లుగా మన సంభాషణ వుండాలి. ఎంతవరకు మన హద్దులో వాటిని మనం గుర్తెరగాలి అంతేకాని అతిచనువు లేక శత్రుత్వము పనిచేయదు.

శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి (రోమా 12:18).

ప్రియులారా ఇచ్చట అపొ॥ పౌలుగారు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండమని చెబుతున్నారు. మనమైన మన పొరుగువారితో గొడవ, సంఘస్థులతో గొడవ, లేక మనం పనిచేసే ప్రతిచోట గొడవ ఇలాగునయైతే మనం ఎవరితో సమాధానముగా ఉండగలము. ఎవరికి మాదిరిగా ఉండగలము?

చాలామంది సేవకులను, సేవకురాళ్లను చూసినప్పుడు వీరు దేవుని సేవకులా లేక సినిమావాళ్ల అన్నట్లుగా వుంటున్నారు కాని మన విశ్వాసులు మనల్ని చూసి ఏమి నేర్చుకుంటారని అనుకోవటము లేదు. లోకస్థులు ఎటువంటి వస్త్రధారణయైతే చేసుకుంటారో వీరు కూడా అదే ఫాలో అవుతారు, సినిమావాళ్లు ఎటువంటి మేకప్‌లు వేసుకుంటారో వీరు కూడా అదే రంగులు పూసుకుంటారు. ఇంక ఎక్కడుంది వీరి జీవితాల్లో క్రైస్తవ్యము.

ఇకపోతే సత్కార్యాముల విషయములో కూడా మాదిరిగా ఉండాలని దేవుని వాక్యము సెలవిస్తుంది.

పరపక్షమందుండువాడు మనలనుగూర్చి చెడుమాట యేదియు చెప్పనేరక సిగ్గుపడునట్లు అన్నిటియందు నిన్ను నీవే సత్కార్యములవిషయమై మాదిరిగా కనుపరచుకొనుము (తీతు 2:7,8).

ప్రియసోదరీ మనం కొర్నేలీ, లూదియ, దొర్కా వీరిని చూసినప్పుడు వీరు ఎంతగానో సత్కార్యములు చేసి దేవునియొక్క మెప్పును పొందుకున్నారు. వీరు చేసిన కార్యములు అటు దేవునియొద్దకు వెళ్లినవి, ఇటు బైబిలు గ్రంథములో కూడా వ్రాయబడినవి. మరి మనము ఎటువంటి సత్కార్యములు చేయగలుగుచున్నాము? అసలు చేస్తున్నామా? అనేటువంటిది మనల్ని మనము పరిశీలించుకోవాలి.

కొందరు చేసినప్పటికి కూడా మనుష్యుల మెప్పు కొరకు చేస్తూ వుంటారు లేకపోతే అందరూ వారిని పొగడాలనే భావనతోనే చేస్తూ వుంటారు. కాని దేవుని కొరకు మనస్ఫూర్తిగా ఈ సత్కార్యము చేయాలని చేయరు.

ప్రియులారా మన జీవితాలలో మాదిరి అనేది చాలా ప్రాముఖ్యమైనది. అది లేనిచో ఈ జీవితానికి అర్థము లేదు. నామకార్థమైన భక్తి వ్యర్థము, వ్యర్థము. అది మనకు పనిచేయదు మరియు ఎవరికిని ఉపయోగము వుండదు.

మనల్ని చూసినప్పుడు ఇతరులు మననుంచి కొన్ని విషయాలు నేర్చుకొనే విధముగా మనం ఉండాలి కాని మనల్ని చూసి మన దేవుని నామాన్ని అవమానపరచే విధముగా మన జీవితాలు ఉండకూడదు. చాలామంది క్రైస్తవులు దేవుని నామాన్ని అన్యజనులు మధ్య అవమానపరుస్తున్నారు.

దేవుడు నాకు అది చెప్పాడు, ఇది చేయమన్నాడు అని అబద్ధాలు చెబుతున్నారు. ఇది ఎంత దారుణం దేవుడు మనతో వాక్యము ద్వారానే తప్ప ఆయన మనకు కనిపించి మాట్లాడడు. కనుక కనీస బైబిలు జ్ఞానంలేని అమాయక ప్రజలను ఇటువంటివారు మోసగించుటయే కాక అన్యులమధ్య మన దేవుని నామాన్ని అవమానపరుస్తున్నారు.

ప్రియులారా మనం చాలా జాగ్రత్తగా మన క్రైస్తవ జీవితాన్ని జీవించాలి లేకపోతే మనకు దేవుని యొద్దనుండి దీవెనలకు బదులుగా శపితాలను మన కుటుంబాలలోకి తెచ్చుకొంటాము. ఆయన ఉగ్రతకు పాత్రులమవుతాము. కనుక అలాగున మనముండక జీవముగల దేవుని గూర్చి మనం మాట్లాడేటప్పుడు బహు జాగ్రత్తగా మనం మాట్లాడాలి. అన్ని విషయములలోను మనం మాదిరిగా ఉండాలని కోరుతూ ముగిస్తున్నాను.

# మనము యేసునందు రక్షణ ఎలాగు పొందగలము?

**మూలవాక్యము:**

నేనే ద్వారమును; నా ద్వారా ఎవడైన లోపల ప్రవేశించిన యెడల వాడు రక్షింపబడినవాడై, లోపలికి పోవుచు బయటికి వచ్చుచు మేత మేయుచునుండును (యోహా. 10:9) యేసు- నేనే మార్గమును, సత్యమును, జీవమునై యున్నాను; నాద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు (14:6).

**ముఖ్యఉద్దేశ్యము:**

మనము మన పాపములను ఒప్పుకొని ఎలాగు విడిచిపెట్టి దేవుని మహిమ పొందుట.

**ఉపోద్ఘాతము:**

1) రక్షణ అనగా ఏమిటో మనము ముందుగా గ్రహించి అర్థము చేసుకోవాలి.

2) పాపములను ఒప్పుకొనుటయందు శ్రద్ధ గలిగి వాటిని దూరపర్చుట.

3) యేసునందు తప్ప మరి ఎవరివలన రక్షణ దొరకదు. అపొ.కా. 4:12, ఫిలి. 2:9-11

4) యేసు మన పాపములకు ప్రాయశ్చిత్తమై యున్నాడు. 1 యోహా. 4:10, 2:2

5) క్రీస్తుయేసు పాపులను రక్షించుటకు లోకమునకు వచ్చెను. 1 తిమో. 1:15

**చర్చనీయాంశము:**

I. నీ పాపములను ఒప్పుకొనుటవలన

1) మన హృదయ పరిశీలన అవసరము. కీ. 139:22

2) దేవా విరిగి నలిగినవారిని నీవు అలక్ష్యము చేయవు. కీ. 51:17

3) పాపులు తమ చేతులు శుభ్రపరచుకొనుట అవసరము. యాకో. 4:8-10

II. మనము మన పాపములను శుద్ధిచేసుకొనలేము.

1) పాపములు పోగొట్టుకొను శక్తి ఏ మానవునికి లేదు. సామె. 20:9

2) మనలో పాపము లేదని చెప్పుటయే పాపము ఒప్పుకొనుటవలన పవిత్రులుగా మారుదుము. 1 యోహా. 1:8,9

III. యేసుయొక్క మరణ పునరుత్థానములపై నమ్మిక యుంచుము. అప్పుడు వాని పాపములకు ప్రాయశ్చిత్తము కలుగును.

1) మనుష్యులకు అసాధ్యమైనది దేవుడు చేయగలడు. లూకా 18:27

2) దేవుని కృపావరమైన క్రీస్తులో నిత్యజీవమునిచ్చును. రోమా 6:23

3) మనకు దేవునియందు గల విశ్వాసము మనలను రక్షించును. ఎఫె. 2:8,9

IV. నీ పాపములు క్షమించమని దేవునిని అడుగుము.

1) తప్పిపోయిన కుమారునికి కలిగిన మారుమనస్సు. లూకా 15:18

2) సుంకరికి కలిగిన తగ్గింపు. లూకా 18:3

3) ఆయన తన ప్రజలకు న్యాయకర్త. కీ. 40:4,5

V. క్రీస్తుప్రభువును నీ జీవితమునకు ప్రభువుగాను, రక్షకుడుగాను అంగీకరించుము.

1) ప్రభువు రక్షకుడుగా నియమింపబడెను. అపొ.కా. 2:36

2) రక్షణ కలుగునట్లు నీ నోటితో ఒప్పుకొనుము. రోమా 10:10

**<u>ముగింపు:</u>**

1) పాపము దాని సంబంధమైన జీవన విధానము సకలము నరకమునకు నడిపించును.

2) ప్రభువును రక్షకుడుగా ఒప్పుకొనుటయే నిత్యజీవమని ఏ మానవుడు ఈ నిబంధన నుండి తప్పించుకొనలేడు.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# <u>ఉచిత బైబిల్ ట్రైనింగ్</u>

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

→ 1 సం॥ **(D.Th.)** లేదా 2 సం॥ **(B.Th.)** తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ **(D.Th.)** లేదా 3 సం॥ **(B.B.S. or B.D.)** ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## నెలసరి స్టైఫండ్ రూ.1000

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

<u>ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి</u>

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

స్తుతి కలుగునుగాక

# నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్

# (ప్రతి నెల ఆఖరివారము)

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు,

అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

**కోర్స్ కాలపరిమితి : 2 సం॥లు**

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**నెలసరి స్టైఫండ్ రూ. 1000**

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొని రావలెను**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16

సెల్: 9849031095, 9441754711

email: **kedarisetti_2000@yahoo.com**

website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 2 సం॥లు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి తీసుకొన్నట్లయితే 1వ సెమిష్టర్ బుక్స్ రూ.750 అగును లేక ఈ దిగువ నెంబర్‌కి రూ.850 పే చేసిన యెడల మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు. దీనికి ఎటువంటి స్టైఫండ్ ఇవ్వబడదు.

**Phone Pay or Google Pay**

**9441754711 Devisetti Sathish Naidu**

**మరియు మీ అడ్రస్ వాట్సప్‌లో పంపించగలరు**

సెమిష్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము. గురువారం మధ్యాహ్నంతో పరీక్షలు అగును. మధ్యాహ్నం భోజనము చేసి వెళ్ళిపోవచ్చును.